# <u>పత్రికా ప్రకటన</u>

తేది.06.02.2018.

## <u>పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు</u>

పోలీస్ సిబ్బందికి సంక్షేమచర్యల్లో భాగంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు ది.06.02.2018న ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ది హిందూ దినపత్రిక మరియు హెచ్.సి.జి. (హెల్త్ కేర్ గ్లోబల్ హాస్పటల్) సౌజన్యంతో బందర్‌రోడ్డు నందు ఏ.ఆర్.గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిభిరాన్ని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు ప్రారంభిచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ది హిందూ దినపత్రిక తరపునుండి శ్రీ భాస్కర్, శ్రీ పార్ధసారధి, శ్రీ ఆధిత్య మరియు హెచ్.సి.జి. (హెల్త్ కేర్ గ్లోబల్ హాస్పటల్) తరపు నుండి మెడికల్ డైరెక్టర్ డా॥ శ్రీ వి.ఎస్.ఎన్.రావు, డా॥ శ్రీ రంగరామన్ మరియు విజయవాడ అదనపు పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపి శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్ మరియు నగరంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ వైద్య శిభిరంలో పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు రక్త పరీక్షలు మరియు క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరిగింది.

-- xx --